


# రండి, నన్ను వెంబడించుము—

## పెద్దల కూటమి మరియు ఉపశమన సమాజము కొరకు

ఈ వనరులు సువార్త గ్రంథాలయములో కూడ కనుగొనబడును మరియు వద్ద *comefollowme.lds.org.*

# పెద్దల కూటమి మరియు ఉపశమన

## సమాజముల సమావేశములు ఎందుకు జరపవలెను?

ఈ కడవరి దినములలో దేవుడు యాజకత్వమును పునఃస్థాపించి ఆయన తన రక్షణ కార్యమును నెరవేర్చుటకు సహాయపడుటకు యాజకత్వపు కూటములను, ఉపశమన సమాజములను ఏర్పరచియున్నాడు. ఇందుచేతనే మనము ప్రతి ఆదివారము పెద్దల కూటమి మరియు ఉపశమన సమాజములలో కూడుకొన్నప్పుడు దేవుని యొక్క రక్షణ కార్య సిద్ధి కొరకు ఏమి చేయవలెనో చర్చించి ప్రణాళిక సిద్ధము చేయుదుము. మంచి ఫలితమును సాధించుటకు, ఈ సభలు కేవలము తరగతులే కాక, అంతకు మించినవై యుండవలెను. రక్షణ కార్యమును గూర్చి సలహాలను అందించుటకు, అందరూ కలిసి సంఘ నాయకుల నుండి ఆ పనిని నేర్చుకొని, ప్రణాళికాబద్ధంగా ఆ కార్యసాధనకు మనలను మనం సిద్ధపరచుకొనుటకు, అవి మంచి అవకాశములు.



# మొదటి ఆదివారము

## సలహామండలి సమావేశము

పెద్దల కూటము, ఉపశమన సమాజ సమావేశములందు, నెలలో ప్రతి మొదటి ఆదివారము పాఠాలు, ఒక బోధకునిచేత బోధింపబడే పాఠమును కలిగియుండదు. బదులుగా పెద్దల కూటము, ఉపశమన సమాజ అధ్యక్షత్వములు సలహామండలి సమావేశములను నడిపించును. ఈ పెద్దల కూటము, మరియు ఉపశమన సమాజముల యొక్క ఆదివారపు సలహామండలి సమావేశములలో సభ్యులంతా కలిసి తమ బాధ్యతలను, అవకాశములను మరియు ప్రాంతీయ సమస్యలను గూర్చి సమాలోచన చేసి పరస్పర ఆలోచనలను అనుభవములను తెలుసుకొని, వాటిని సమన్వయ పరచి, పరిశుద్ధాత్మ ద్వారా లభించిన అభిప్రాయములపై కార్యాచరణ ప్రణాళికను సిద్ధము చేయుదురు. ఈ చర్చలు సంబంధిత లేఖనాలను మరియు జీవిస్తున్న ప్రవక్తల బోధనలపై దృష్టిసారించాలి.

సలహామండలి సమావేశములన్నీ ఒకే విధముగా ఉండవు. సలహామండలి సత్ఫలితాలను సాధించడానికి అధ్యక్షత్వములకు ఇక్కడ కొన్ని మార్గదర్శకాలు ఇవ్వబడినవి.



## మొదటి ఆదివారము సలహామండలి సమావేశము కొరకు అంశములు

Iసలహామండలి సమావేశములో చర్చించుటకు సూచనలు ఈ క్రింది దిశల నుండి రావచ్చును: అధ్యక్షత్వ సమావేశాలు, వార్డు సలహామండలి సమావేశాలు, ప్రాంతీయ ప్రణాళిక, సభ్యులకు పరిచర్య చేయుచున్న నాయకులకు కలిగే అభిప్రాయములు, మరియు పరిశుద్ధాత్మ ప్రేరేపణలు. క్రింది అంశములు సూచనలు మాత్రమే. నాయకులు మాట్లాడాలని భావించిన ఇతర అవసరతలను వారు ఎరిగియుండవచ్చు..

- మన చుట్టూ నున్న వారికి పరిచర్య చేయుటకు మనమేమి చేయగలము? (మోషైయ 23:18 చూడుము).
- మనకున్న వివిధ బాధ్యతల ప్రాధాన్యతను మనము ఏ విధంగా నిర్ణయించగలము?
- మన స్నేహితులతోను, పొరుగువారితోను సువార్త సందేశమును ఏ విధంగా పంచుకోగలము? (ఆల్మా 17 చూడుము).
- మనలను, మన కుటుంబ సభ్యులను అసభ్యకరమైన మీడియా నుండి మరియు అశ్లీల చిత్రమునుండి ఏ విధంగా కాపాడుకోవచ్చును?
- మన వార్డులోని పిల్లలను, యువతను యుక్త మార్గంలో నడిపించుటకు, బలపరచుటకు మనము ఏమి చేయవలెను?
- కుటుంబ చరిత్ర కార్యములోను, దేవాలయ ఆరాధనలోను మరింతగా ఎలా చేర్చబడగలము?
- మన సువార్త సందేహాలన్నిటికీ జవాబులు తెలుసుకొనుటకు, సువార్తను గూర్చి మరింత లోతైన అవగాహన పొందుటకు మనము ప్రభువు యొక్క సహాయమును ఏ విధంగా ఆహ్వానించగలము?
- ప్రభువును గూర్చి, ఆయన సువార్తను గూర్చిన మన సాక్ష్యములను మనము బలపరచుకొనిమన కుటుంబాల ఆత్మీయ స్వావలంబనకు ఏ విధంగా సహాయపడగలము?

### సలహామండలి సమావేశమునకు ముందు

**చేయవలసినవి:**

- స్థానిక అవసరతలను, అవకాశములను, మరియు సమస్యలను గుర్తించవలెను.
- చర్చకు ఒక అంశమును ప్రార్థనాపూర్వకంగా ఎంచుకొనుడి.
- కూటమి, లేక ఉపశమన సమాజ సభ్యులు తమ ఆలోచనలను, అనుభవములను పంచుకొనుటకు సిద్ధపడి రమ్మని ఆహ్వానించండి.

**చేయకూడనివి:**

- ఒక పాఠము సిద్ధము చేసుకొనుడి.
- మనసులో ఒక ప్రత్యేక పరిష్కారముగాని, కార్యాచరణ ప్రణాళికతో రావలెను.

### సలహామండలి సమావేశము జరుగుతున్న సమయంలో

**చేయవలసినవి:**

- మునుపటి సభలలో కలిగిన అభిప్రాయములను, ప్రణాళికలను అమలుపరచడంలో తమకు కలిగిన అనుభవములను పంచుకొనవలసినదిగా సభ్యులను ఆహ్వానించవలెను.
- సమావేశ అంశమును సమావేశమునకు పరిచయం చేసి, లేఖనములు, ప్రవక్తల మాటలు, మరియు పరిశుద్ధాత్మ నడిపింపు నుండి పరిష్కారములను మరియు నడిపింపును వెదకుచు సభ్యులు కలిసి సంప్రదించునట్లు ప్రోత్సహించవలెను.
- చర్చించిన విషయములపై ఆచరించుటకు ప్రణాళిక చేయుము. ఇందులో సామూహిక ప్రణాళికలు లేక వారి స్వంత వ్యక్తిగత ప్రణాళికలను కలిగియుండవచ్చును.

**చేయకూడనివి:**

- సంభాషణపై మీ ప్రభావం ఎక్కువ చేయటం.
- మీ ఆలోచనలతో ఇతరులను ఒప్పించుట.
- రహస్యమైన లేక సున్నితమైన విషయాలను చర్చించుట.
- ఒక పాఠము బోధించుట.
- ఎవరినైనా పాల్గొనమని ఒత్తిడి చేయటం..

### సలహామండలి సమావేశానంతరము

**చేయవలసినవి:**

- సలహామండలి సమావేశములో చేయబడిన ప్రణాళికలను, కార్యాచరణలపై సమీక్షించండి..
- సంఘ పిలుపుల వలన గాని ఇతర బాధ్యతలవలన గాని, సమావేశానికి హాజరు కాలేని వారిని కూడా చేర్చుటకు విధానములు కనుగొనుము. చేయబడిన ప్రణాళికలను గూర్చి వారికి తెలియచేయండి.
- భవిష్యత్ సమావేశాలలో తమ అనుభవాలను పంచుకోడానికి సభ్యులకు అవకాశం ఇవ్వండి.

"ఈ సలహా మండలి యొక్క అందమైన విశేషాలలో ఒకటి ఎదనగా, సమావేశం ముగిసేసరికి మీరు ఒక కార్యాచరణ ప్రణాళిక ఆలోచనను కలిగియుంటారు."

—ఉపశమన సమాజము యొక్క ప్రధాన అధ్యక్షురాలు, సోదరి జీన్ బి. బింగ్హాం.

# రెండవ-మరియు మూడవ ఆదివారము

## సమావేశములు

ప్రతి నెలలోను, రెండవ, మూడవ ఆదివారాలు పెద్దల కూటమి మరియు ఉపశమన సమాజం కొరకు ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశము నుండి, సంఘ నాయకుల బోధనల నుండి నేర్చుకోవాలి. ప్రథమ అధ్యక్షత్వము, పన్నెండుమంది అపొస్తలుల సందేశాలకు ప్రాధాన్యత నివ్వాలి. ఐతే, ప్రాంతీయ అవసరాలపై ఆధారపడి, ఆత్మ నుండి ప్రేరేపణను అనుసరించి ఇటీవలి సర్వసభ్య సమావేశమునుండి ఏ సందేశామైనా చర్చించబడవచ్చును.

అనేక సందర్భాలలో, బిషప్పు లేక స్టేక్ అధ్యక్షుడు తమ సందేశాలను ఇచ్చినప్పటికీ, సభ్యుల అవసరాలను బట్టి పెద్దల కూటమి లేక ఉపశమన సమాజం యొక్క అధ్యక్షత్వము సర్వసభ్య సమావేశపు సందేశములలో నుండి ఒకదానిని అధ్యయనము చేయుటకు ఎంపిక చేస్తారు. నాయకులు మొదటి-ఆదివారపు సలహామండలిలో చర్చించబడిన అంశముకు సంబంధించిన సందేశమును గాని, లేక వారు ఆత్మ నుండి ప్రేరేపణపై ఆధారపడిన వేరే సందేశమునుగాని ఎంచుకొనవచ్చును.

సభ్యులు పాఠ్యాంశమును ముందుగా చదువుకొని సువార్త సత్యములు మరియు అభిప్రాయాలను పంచుకొనుటకు ఏ విధముగా స్పందించాలో సిద్ధపడి వచ్చుటకు సభ్యులను ప్రోత్సహించుటకు విధానాలను నాయకులు, మరియు ఉపదేశకులు కనుగొనాలి. *రక్షకుని మాదిరిలో ఉపదేశించుట* అనే పుస్తకములోని సూత్రములపై ఆధారపడి, ఈ క్రింద నుదహరింపబడిన కార్యక్రమములు సభ్యులు సర్వసభ్య సమావేశములోని సందేశములనుండి నేర్చుకొనుటకు సహాయపడగలవు.

> **"(సర్వసభ్య సమావేశము) యొక్క సందేశములను మీ కుటుంబ గృహ సాయంకాలములలోను, సువార్త బోధనలోను, (మరియు) బంధుమిత్రుల సంభాషణలోను ప్రస్తావించడానికి విధానాల కొరకు హృదయపూర్వకంగా వెదకుము."**
>
> అధ్యక్షుడు రస్సెల్ ఎం. నెల్సన్, "అందరమూ ముందుకు త్రోసుకు పోదాం" లియహోనా, మే 2018, 118.

ఎ. రస్సెల్ బల్లార్డ్, *"Precious Gifts from God," 9–11*

ప్రవక్తలు, క్రీస్తునందు విశ్వాసము, సంస్కారము, మరియు సేవను---మరియు మీ కూటమి లేక ఉపశమన సమాజపు సభ్యులు వివిధ అంశములు, ప్రత్యేకముగా అర్ధవంతమైనవి కనుగొన్నవి కలిపి – అధ్యక్షుడు బల్లార్డ్ యొక్క సందేశము వివిధ అంశములను సంబోదించున్నది.. సభ్యులను ఆయా సందేశములలోనుండి వారికి ప్రేరణ కలిగించు విషయములను పంచుకోవలసినదిగా ఆహ్వానించండి. అధ్యక్షుడు బల్లార్డ్ యొక్క సందేశములో ఎటువంటి ఆహ్వానములు, లేక వాగ్దానపూర్వక ఆశీర్వాదములను మనము కనుగొనవచ్చు? ఈ చర్చ వలన సభ్యులలో ఎటువంటి స్ఫూర్తి కలిగిందో తెలుసుకోడానికి కొన్ని నిమిషాలు ధ్యానించమని సభ్యులను అడుగటానికి ఆలోచించండి.

గ్యారీ ఈ. స్టీవెన్సన్, *"Th Heart of a Prophet," 17–20*

ఒక క్రొత్త ప్రవక్త యొక్క పిలుపు పిలువబడుట ఎంత "మహత్తరమైనదో గ్రహించుటకు" ఎల్డర్ స్టీవెన్సన్ యొక్క సందేశమును పరిశీలించి, ఈ దైవిక ప్రక్రియ యొక్క ప్రాముఖ్యతను మరియు పరిశుద్ధతను గ్రహించుటకు వారి సహాయపడు సత్యములను, మరియు అంతరార్ధముల కొరకు వెదకమని మీరు సభ్యులను ప్రోత్సహించండి. అధ్యక్షుడు నెల్సన్ మన సంఘ ప్రధమాధ్యక్షునిగా పిలువబడి ఆమోదింపబడినప్పుడు మీరు పొందిన అనుభూతిని సభ్యులను పంచుకోమని చెప్పండి. బోర్డుమీద హృదయాకారం గీసి, అందులో అధ్యక్షుడు నెల్సన్ యొక్క హృదయమును, స్వభావమును తెలుపు మాటలు లేక వచనాలను వ్రాయమని సభ్యులను అడుగుము. మనల్ని దీవించునట్లు ఆయన బోధించినవేమిటి?

నీల్ ఎల్. ఆండర్సన్, *"Th Prophet of God," 24–27*

ఎల్డర్ ఆండర్సన్ యొక్క సందేశమును చర్చించుట జీవించుచున్న ప్రవక్తలయందు విశ్వాసమును బలపరచగలదు. దేవుడు ఈ భూమిపై ప్రవక్తలను ఎందుకు కలిగియున్నాడు మరియు మనము వారిని ఎందుకు అనుసరించాలో వారు గ్రహించుటకు సహాయపడు ఏదైనా ఆయన సందేశమునందు వెదకమని వారిని మీరు ఆహ్వానించవచ్చును. ఒక ప్రవక్తను కలిగియుండుట వలన వలన మనము ఏ విధముగా ఆశీర్వదింపబడ్డాము? అధ్యక్షులు రస్సెల్ ఎం. నెల్సన్ ప్రభువు యొక్క ప్రవక్త , మరియు యేసు క్రీస్తు కడవరి-దిన పరిశుద్ధుల సంఘమునకు అధ్యక్షుడనే సాక్ష్యమును వారు ఏవిధంగా పొందియున్నారో సభ్యులు పంచుకోవచ్చును.

డేవిడ్ ఎ. బెడ్నార్, *"Meek and Lowly of Heart," 30–33*

ఎల్డర్ బెడ్నార్ యొక్క సందేశము గురించి చర్చను ప్రేరేపించడానికి, బోర్డుపై, ఏది సాత్వీకము..... మరియు ఏది సాత్వీకము కాదు.... అని మీరు వ్రాయండి . . . అప్పుడు సభ్యులు ఎల్డర్ బెడ్నార్ సందేశమును పరిశీలించి ఈ వ్యాఖ్యలను పూర్తి చేయుటకు వారు కనుగొన్న వాక్యములను బోర్డుపై వ్రాయము. మనము మరింత సాత్వీకముగల వారిగా ఉండుటకు ఈ సందేశము నుండి నేర్చుకొన్నది ఏ విధముగా మనల్ని ప్రేరేపించుచున్నది? సాత్వీకము యొక్క ఏ మాదిరులను మనము ఆలోచించగలము? మనము మరింత సాత్వీకులుగా మారుటకు ఎల్డర్ బెడ్నార్ యొక్క సలహాను ఏవిధంగా మనము అన్వయించుకోగలము?

బోన్నీ ఎల్. ఆస్కార్సన్, *"Young Women in the Work," 36–38*

లోతుగా ఆలోచించుటను ఆహ్వానించుటకు ఒక విధానము ప్రశ్నలు వేయడం. సహోదరి ఆస్కార్సన్ సందేశములో పరిష్కారం

తెలిపిన కొన్ని ప్రశ్నలను బోర్డుమీద వ్రాయండి. ఉదాహరణకు: మనము యువతులను ప్రభువు యొక్క కార్యములో ఏవిధంగా పరిచర్యలో చేర్చవచ్చును? ఇటువంటి ప్రశ్నలకు జవాబుల కొరకు ఆమె సందేశమును వెదకి, వారు ఏమి నేర్చుకున్నారో చర్చించవలసినదిగా సభ్యులను ప్రోత్సహించండి. యువతులు పరిచర్యలో చేర్చబడినప్పుడు ఎటువంటి దీవెనలు కలుగును? బహుశా యువతుల ప్రక్కన ఉండి పరిచర్య చేయుటలో వారికి కలిగిన అనుభవాలను తరగతి సభ్యులు పంచుకొనవచ్చును. మన చర్చఆధారంగా మనము ఏమి చేయుటకు ప్రేరేపించబడుచున్నాము?



డేల్ జి. రెన్‌లండ్, *"Family History and Temple Work: Sealing and Healing," 46–49*

దేవాలయములో నుండి జలములు పొంగి ప్రవహిస్తున్నదానిని గూర్చి యెహెజ్కేలు యొక్క దర్శనమును గూర్చి ఎల్డర్ రెన్‌లండ్ మాట్లాడారు. (యెహెజ్కేలు 47:8-9). కూటమి నుండి గాని, ఉపశమన సమాజములోని సభ్యులొకరు ఈ దర్శనమును చిత్రం రూపంలో గీయవచ్చును. దేవాలయము, మరియు కుటుంబ చరిత్ర కార్యముల వలన దీవెనలు, యెహెజ్కేలు దర్శనములోని నీటిని ఏ విధంగా పోలియున్నవి? తరగతిలోని సభ్యులు అనుభవించిన దేవాలయము, మరియు కుటుంబ చరిత్ర కార్యము ద్వారా కలిగిన దీవెనలను పంచుకోమని మీరు కోరవచ్చును. దేవాలయము, మరియు కుటుంబ చరిత్ర కార్యము మన జీవితాలలో మరింత క్రమమైనదిగా చేయుటకు మనమేమి చేయగలము?

డి. టాడ్ క్రిస్టాఫర్సన్ *"Th Elders Quorum," 55–58*

పెద్దల కూటమిలో, "ఈ మార్పుల యొక్క ఉద్దేశ్యము" అనే శీర్షికగల భాగమును చదవమని కూటమి సభ్యులను మీరు కోరవచ్చును. ఈ ఉద్దేశ్యములు నెరవేర్చునట్లు నిశ్చయపరచుటకు మనము ఏమి చేయగలము? ఉపశమన సమాజములో, ఎల్డర్ క్రిస్టాఫర్సన్ సందేశములో వివరించబడిన మెల్కీసెదకు యాజకత్వ కూటములలోని మార్పులను గూర్చి సంక్షిప్తపరచమని ఎవరినైనా మీరు అడగవచ్చును. తరువాత మీ ఉపశమన సమాజములో కార్యమునకు అన్వయించునట్లు, ఈ మార్పులలో అంతర్గతంగా ఉన్న సూత్రములను సహోదరీలు గుర్తించగలరు. పెద్దల కూటమిలోను, ఉపశమన సమాజములోను, సోదరుడు గోట్స్ యొక్క కథనుండి ఏమి నేర్చుకోనవచ్చునో, వారి కార్యమునకు ఎలా అన్వయించ వచ్చునో సభ్యులు చర్చించవచ్చు.

### రోనాల్డ్ ఎ. రాస్బాండ్, *"Behold! A Royal Army," 58–61*

"ఇదిగో! ఒక రాజ్య సైన్యము" (Hymn No. 251) అనే కీర్తనను సభ్యులందరూ పాడుట, వినుట, లేక మాటలు చదువుట, కలిసి ఎల్డర్ రాస్బాండ్ యొక్క సందేశము మీద చర్చకు ప్రేరణ కలిగించవచ్చును. యాజకత్వ కూటములు మరియు ఉపశమన సమాజములు (రాయల్ ఆర్మీ) సైన్యము వలే ఏవిధంగా ఉన్నాయి? ఎల్డర్ రాస్బాండ్ ప్రస్తావించినట్లు యాజకుల కూటమిని పునర్వ్యవస్థీకరరించుట ద్వారా కలుగబోవు "విస్తారమైన ఆశీర్వాదములను" కనుగొని మరియు సభ్యులు చర్చించవచ్చును. ఈమార్పులను అమలు జరుపుటనుండి--- ఇంకా ఏ ఇతర దీవెనెలు పొందియున్నాము---లేక పొందగలమని ఆశించున్నాము? ఉపశమన సమాజములు కూడా "నానా విధములైన కృపావరములను", "ఉపదేశించు" దీవెనలను మరింత పరిపూర్ణంగా ఎలా పొందవచ్చును?

### హెన్రీ బి. ఐరింగ్, *"Inspired Ministering," 61–64*

అధ్యక్షుడు ఐరింగ్ పరిచర్యను గూర్చి ఆయనకు నచ్చిన రెండు సంస్కార సమావేశ ప్రసంగాలను ప్రస్తావిస్తున్నారు. కూటమి లేక ఉపశమన సమాజములో సగము మంది సభ్యులను వేరు చేసి 14 సంవత్సరాల బాలుని మాటలను పునర్విమర్శ చేయమని అడుగుడి. మిగిలిన సగము మంది గృహ బోధకుని కథను పునర్విమర్శ చేయమని మీరు అడగవచ్చు. ఈ విధంగా చదివినప్పుడు క్రొత్తగా పరిచర్య బాధ్యతలు చేపట్టిన యువతీ యువకులకు ఎటువంటి సలహాలు అవసరమో ఆలోచించవచ్చును. "మన పరిచర్య సేవలో . . . మరింత ప్రేరేపించబడిన మరియు దాతృత్వముగల వారిగా ఏ విధంగా కాగాలము"?

దాల్లిన్ హెచ్. ఓక్స్, *"Th Powers of the Priesthood," 65–68*

ఒక చర్చను ప్రారంభించుటకు, అధ్యక్షుడు ఓక్స్ యొక్క సందేశములోని నాలుగు భాగముల శీర్షికలను మీరు వ్రాయవచ్చు. ఒక్కొక్క సభ్యుని, ఒక్కొక్క భాగమును నిశ్శబ్ధముగా చదివి ఆ భాగములోని సందేశము యొక్క సారాంశమును ఒక్క వాక్యములో బోర్డుమీద వ్రాయుమని అడుగుము. అది చదివిన సభ్యులు తమకు స్ఫురించిన ఆలోచనలను పంచుకోవచ్చును. అధ్యక్షుడు ఓక్స్ యొక్క సందేశమును, బోధనలను అనుసరించి, యాజకత్వముగల వారు , ఉపశమన సమాజ సోదరీలుగా, మన సేవను తమ పరిచర్యను ఏ విధముగా మెరుగుపరచుకోగలరు?

రస్సెల్ ఎం. నెల్సన్, *"Ministering with the Power and Authority of God," 68–75*

యాజకత్వము పొందిన వారిని, పరలోక తండ్రి యొక్క బిడ్డలను దీవించుటకు యాజకత్వము ఉపయోగించుటకు "లెండి" అని అధ్యక్షుడు నెల్సన్ ఆహ్వానించుచున్నారు. వారి కుటుంబాలు మరియు ఇతరులను దీవించుటకు యాజకత్వమును ఎలా ఉపయోగించవచ్చో గ్రహించుటకు ఎలా సహాయపడవచ్చో ఆయన ఇచ్చిన మాదిరులను పరిశీలించి, చర్చించుటకు యాజకుల కూటమి సభ్యులను, ఉపశమన సమాజము యొక్క సభ్యులను ఆహ్వానించుము. మనము యాజకత్వపు శక్తితో దీవించబడినప్పుడు, మనము పంచుకోగల అనుభవాలేవి? "ఆయన నామములో పరిచర్య చేయుటకు" దేవుని యొక్క యాజకత్వమును ఉపయోగించుటకు విశ్వాసమును కలిగియుండుటకు మనకై మనము లేక ఇతరులకు ఎలా సహాయపడగలము?

రేనా ఐ. ఆబర్తో, *"With One Accord," 78–80*

సహోదరి ఆబర్తో యొక్క సందేశము మీ కూటమి లేక ఉపశమన సమాజ సభ్యులు ఐకమత్యముతో ఎంత చక్కగా, దేవుని పరిచర్య చేయుచున్నారో లెక్కించి తెలుసుకొనుటకు ఒక అవకాశమును కలిగించును. దీనిని చేయుటకు వారికి సహాయపడుటకు, వారికి మోనార్క్ సీతాకోక చిలుకల చిత్రాన్ని, రక్షకుడు నీఫైయుల జనులను దర్శించుట, (సువార్త కళ గ్రంథము, 82, 83, 84), మరియు సంఘ సంక్షేమ సేవా కార్యక్రమములు (చూడుము) వంటి చిత్రములను చూపుము. సభ్యులు సహోదరి ఆబర్తో సందేశమును పరిశోధించి, ఆమె ఐకమత్యముతో పనిచేయుట వలన కలిగే దీవెనలు మరియు ఉద్దేశ్యాలను బోధించుటకు ఈ మాదిరులను ఎలా ఉపయోగించిందో కనుగొనుము. "ఒకే ధ్యేయముతో" పనిచేయుటకు మనమేమి చేయవలెను?

## మన సమావేశాలకు ఒక నమూనా

**1.** గతంలో , (అధ్యక్షత్వ సభ్యుని చేత నడిపింపబడిన) పెద్దల కూటమి లేక ఉపశమన సమాజం యొక్క సమావేశాలలో కలిగిన అభిప్రాయాలను మరియు ఆహ్వానాలను ఆచరించుటలో కలిగినఅనుభవాలను పంచుకొనవలెను.

**2.** కలిసి నేర్చుకుందాము (పిలవబడిన ఉపదేశకునిచేత నడిపింపబడి) కలిసి నేర్చుకుందాము. సభ్యులను ఈ విధముగా ఆహ్వానించుట తరచూ ప్రయోజనకరము:

a. సర్వసభ్య సమావేశపు సందేశములో ( అవి ఒక ప్రశ్నకు జవాబుకాని, ఒక ప్రేరణాత్మకమైన పాఠ్యాంశము, లేక ఒక సూత్రము యొక్క మాదిరిని) ఏదైనా వెదకుము.

b. వారు కనుగొన్నదానిని పంచుకొని చర్చించండి.

c. వారి జీవితాలకు, అనుభవాలకు, అ సందేశము ఏ విధంగా అన్వయిస్తుందో ఆలోచించండి.

**3.** (అధ్యక్షత్వ సభ్యునిచేత నడిపించబడి) వ్యక్తులుగాను లేక సమూహముగానో, వ్యవహరించుటకు ప్రణాళిక చేయుము.



హెన్రీ బీ. ఐరింగ్, *"His Spirit to Be with You," 86–89*

పరిశుద్ధాత్మను పొందుటకు మన కోరికను మరియు శక్తిని పెంపొందించుకొనుటకు అధ్యక్షుడు ఐరింగ్, అనేక వ్యక్తిగత అనుభవాలను పంచుకొని, నిర్దిష్టమైన మార్గమును మనకు అందించారు. ఆయన యొక్క అనుభవాలను పరిశీలించిన తరువాత మీ కూటమి, లేక ఉపశమన సమాజములోని సభ్యులు పరిశుద్ధాత్మ వారి హృదయాలను తాకి సత్యమును ధ్రువ పరచినప్పుడు అటువంటి అనుభవాల జ్ఞాపకాలలో వేనిని పంచుకొనగలరు? "ఆత్మ యొక్క పరిచర్యను స్వీకరించుటకు మా హృదయములను తెరచుటకు" సహాయపడుటకు అధ్యక్షుడు ఐరింగ్ పంచుకొన్న మార్గదర్శక వాక్యములను సభ్యులు బోర్డుమీద వ్రాయవచ్చు. ఆయన నడిపింపును అనుసరించుట వలన మన స్వంత జీవితాలలోను, మన కుటుంబాలలోను, మన కూటమి, లేక ఉపశమన సమాజపు సమావేశాములలోను ఎవిధంగా మనకు సహాయపడును?

డాల్లిన్ హెచ్. ఓక్స్, *"Small and Simple Things," 89–92*

చిన్నవి మరియు సామాన్యమైన విషయాలు మంచి లేక చెడుపై శక్తివంతమైన ప్రభావము కలిగియుండగలవని బోధించే రూపకాలంకారమును అధ్యక్షుడు ఓక్స్ యొక్క సందేశము కలిగియున్నది ఈ రూపకాలంకారములు చెట్టు వేర్లు, పడవ నడిపే జట్టు, త్రాడును పేనిన దారాలు, కారుచున్న నీటి చుక్కలు, వంటి వాటిని కలిగియున్నవి. సభ్యులు ఈ రూపకములను చదివి, చర్చించి, చిన్న, సామాన్యమైన విషయాలను ఏకరీతిగా చేయుట వలన కలిగే శక్తి గురించి అవి బోధించే దానిని చర్చించవచ్చు. పరిశుద్ధాత్మ ప్రభావమును మన జీవితాలలోనికి తీసుకురాగల ఆ చిన్న, సామాన్యమైన విషయాలేవి? అధ్యక్షుడు ఓక్స్ సలహాను అనుసరించుటకు వారు చేయాలని ప్రేరేపించబడిన దానిని ధ్యానించమని సభ్యులను ఆహ్వానించుము..

రస్సెల్ ఎం. నెల్సన్, *"Revelation for the Church, Revelation for Our Lives," 93–96*

ఈ సందేశములో, అధ్యక్షుడు నెల్సన్ "ప్రకటన పొందుటకు మనము ఆత్మీయ శక్తిని" పెంపొందించుకోవలసినదిగా మనల్ని అర్థిస్తున్నారు. సభ్యులు ఆయన నడిపింపును అనుసరించుటకు సహాయపడుటకు,ఈ క్రింది ప్రశ్నలవంటివి బోర్డుమీద వ్రాయవచ్చును. మనకు ప్రకటన ఎందుకు అవసరం? మనము వ్యక్తిగతంగా, మరియు కలిసి సలహా సంప్రదింపు చేయునప్పుడు కూడా ప్రకటన పొందు శక్తిని ఏ విధంగా పెంపొందించుకోగలము?—? మనము ప్రకటన కొరకు వెదకిన యెడల ఎటువంటి దీవెనలను పొందగలమని అధ్యక్షుడు నెల్సన్ మనకు వాగ్దానము చేయుచున్నాడు? సభ్యులను వేరు వేరు గుంపులుగా విభజించి, ప్రశ్నలలో ఒక దానికి జవాబు కనుగొని అందరితో పంచుకోవలసినదిగా ప్రతీ గుంపును ఆహ్వానించండి.

గేరిట్ డబ్ల్యు. గాంగ్, *"Christ the Lord Is Risen Today," 97–98*

మన నిబంధనలు మరియు యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము గూర్చి ఎల్డర్ గాంగ్ సందేశములో నుండి కూటమి, లేక ఉపశమన సమాజపు సభ్యులు ఏమి నేర్చుకోగలరు? సభ్యుల సందేశములో మన నిబంధనలు మరియు రక్షకుని యొక్క ప్రాయశ్చిత్త ము- కలిసి పనిచేస్తూ ---మనకిచ్చు దీవెనల కొరకు వెదకుచూ, సందేశమును పరిశోధించమని సభ్యులను మీరు **ఆహ్వానించవచ్చు**. తరువాత వారు ఏమి కనుగొన్నారో ఈ క్రింది ప్రశ్నల ద్వారా అడుగుటకు ఆలోచించుము: మనలను "బలపరచి, గొప్ప చేయుటకు" మన నిబంధనలు మరియు ప్రాయశ్చిత్తము కలిసి ఎలా పనిచేయును? కావలసినవి నిలుపుకొనుటకు, పనికిరానివి వదిలిపెట్టుటకు మనకేమి సహాయపడతాయి?

యూలిసెస్ సోరేస్, *"Prophets Speak by the Power of the Holy Spirit," 98–99*

ప్రభువు యొక్క చిత్తమును చేయుటలో మనము అసమర్థులుగా భావించినప్పుడు, విశ్వాసముతో చేయుటకు ఎల్డర్ సోరేస్ యొక్క సందేశం మనలను ప్రేరేపించగలదు. ఒక అపోస్తలునిగా తన క్రొత్త పిలుపు పొందినప్పుడు ఎల్డర్ సోరేస్ ఆదరణ, భరోసా ఏ విధంగా పొందారు? ఒక మిషను అధ్యక్షునిగా పిలవబడినప్పుడు ఆయన తన అనుభవముల నుండి ఏమి నేర్చుకున్నాడు? ఆయన అనుభావములనుండి మనము ఏమి నేర్చుకొనగలము? సభ్యులు ప్రభువు వారిని చేయమని కోరిన దాని గురించి అనిశ్చయముగా భావించినప్పుడు అనుభవాలను పంచుకొనుటకు సమయమును వారికివ్వుము. ముందుకు సాగిపోవటానికి విశ్వాసమును కనుగొనుటకు వారేమి చేశారు?

జెఫ్రీ ఆర్. హాల్లాండ్, *"Be With and Strengthen Them," 101–3*

మీ కూటమి లేక ఉపశమన సమాజములో సభ్యులుగా "యాజకత్వము మరియు ఉపశమన సమాజముల పరిచర్య భావన" లో మార్పును గూర్చి తెలుసుకొనియున్నారు, వారు ఎటువంటి సందేహాలను కలిగియున్నారు? ఎల్డర్ హాల్లాండ్ యొక్క సందేశములో జవాబులు లభించవచ్చును. ఈ మార్పులకు పునాది అయిన ఎల్డర్ హాల్లాండ్ ఉపదేశించిన స సువార్త సూత్రములు కొరకు సభ్యులు వెదకవచ్చు. ఆయన సందేశములో ఎటువంటి ఆహ్వానములను మనము కనుగొనవచ్చు? ఎటువంటి దీవెనలు వాగ్దానములు చేయబడినవి? పరిచర్య చేయు ఈ క్రొత్త విధానములు "క్రీస్తు యొక్క నిజమైన శిష్యులము" కావటానికి ఏవిధంగా సహాయపడగలవు?

జీన్ బి. బింగ్హాం, *“Ministering as the Savior Does,” 104–7*

సహొదరి బింగ్హాం తన సందేశములో, మన పరిచర్య చేయు ప్రయత్నాలను నడిపించగల ప్రశ్నలను మనకై మనము అడగమని మనల్ని అడుగుచున్నారు. సభ్యులు ఈ ప్రశ్నలు ఏ విధంగా తమ ప్రయత్నములను నడిపించగలవో చర్చించి, ఆ తరువాత సోదరి బింగ్హాం, “కనుక (పరిచర్య) ఏ విధంగా కనిపిస్తున్నది? ” అని అడిగిన ప్రశ్నకు జవాబు వెదకవలెను. మీరు కొంత సమయం కేటాయించి, సోదరి బింగ్హాం ఉదహరించిన వ్యక్తుల పరిచర్యను పునఃపరిశీలిస్తూ, సభ్యులను కూడా తమ స్వంత అనుభవాలు పంచుకొనవలెనని కోరవచ్చును. పరిచర్యను మనము ఎందుకు, ఏ విధంగా చేయవలెనో మన అవగాహన పెంపొందించుటకు సోదరి బింగ్హాం సందేశములో ఏమి కనుగొనగలము?

డీటర్ ఎఫ్. ఉక్ట్డార్ఫ్, *“Behold the Man!” 107–10*

యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము మరియు పునరుత్థానమును ప్రపంచ చరిత్రలోనే అత్యంత ప్రధానమైన సంఘటనలని ఎవరైన గ్రహించుటకు మనము ఏ విధముగా సహాయపడగలము? సభ్యులు ఎల్డర్ ఉక్ట్డార్ఫ్ సందేశములోని భాగములను ధ్యానించుచుండగా, ఈ ప్రశ్నకు జవాబు ఆలోచించమని సభ్యులను ఆహ్వానించండి. ఈ చర్చ తరువాత, “ఇదిగో మనుష్యుడు చూడుము” వారికి ఏ అర్థమును కలిగియున్నదో తరగతి సభ్యులు మాట్లాడవచ్చును. మనము “ఇదిగో మనుష్యుని చూచుట” ఎలా నేర్చుకున్నాము?

క్వెంటిన్ ఎల్. కుక్, *“Prepare to Meet God,” 114–17*

ఒక సభ్యుని పిలిచి కర్ట్లాండ్ దేవాలయములో యాజకత్వపు తాళము చెవుల పునస్థాపన గూర్చి సంగ్రహించి చెప్పమని ఆహ్వానించుట ద్వారా ఎల్డర్ కుక్ సందేశము పై చర్చను మీరు ప్రారంభించవచ్చును.ఎల్డర్ కుక్ సందేశము ప్రకారము, ఈ తాళపు చెవులకు సంబంధించి సంఘము కలిగియున్న బాధ్యతలు ఏవి? ఈ బాధ్యతలు మన సంఘంలో ప్రస్తుతం ఏ విధంగా ప్రత్యక్షపరచబడుచున్నవి? *నీతి, ఐక్యత,* మరియు *సమానత్వం* అను పదములను బోర్డుమీద వ్రాసి, ఎల్డర్ కుక్ సందేశము ద్వారా ఈ సూత్రములను గూర్చి సభ్యులకు కలిగిన అవగాహనను పంచుకోవలసినదిగా కోరవచ్చును. సంఘం యొక్క పరిశుద్ధమైన బాధ్యతలను నెరవేర్చుటకు ఈ సూత్రములు ఏ విధంగా మనకు సహాయపడును?



# నాల్గవ-ఆదివారము సమావేశములు

ప్రతి నెల నాల్గవ-ఆదివారమున, పెద్దల కూటములు మరియు ఉపశమన సమాజములు, ప్రథమ అధ్యక్షత్వము మరియు పన్నెండుమంది అపోస్తలుల చేత ఎంపిక చేయబడిన అంశమును చర్చించుదురు. నాల్గవ-ఆదివారపు అంశము ప్రతి సర్వసభ్య సమావేశానంతరము నవీకరింపబడును. ఇప్పటినుండి రాబోవు సర్వసభ్య సమావేశము వరకు, అంశము “ఇతరులకు పరిచర్య చేయుట.” ప్రతి నెల, నాయకులు లేక ఉపదేశకులు పరిచర్య చేయుటకు సంబంధించిన ఈ క్రింది సూత్రములలో ఏదైన సూత్రములను చర్చకు ఎంపిక చేయవచ్చును.

పరిచర్య గురించి చర్చలను బలపరచుటకు అదనముగా మరిన్ని విషయాల కొరకు రాబోయే లియహోనా సంచికలలో “పరిచర్య చేయుటకు సూత్రములు” వ్యాసములను చూడవచ్చును.

## పరిచర్య చేయుట అనగా అర్థమేమిటి?

మీ వార్డులో లేక బ్రాంచిలోని సభ్యులకు పరిచర్య చేయుట అనగా అర్థమేమిటి? దానిని తెలుసుకొనుటకు, మీరు బోర్డుమీద పరిచర్య చేయుట అని వ్రాసి, తరువాత పరిచర్యకు వారు సంబంధింప చేయు మాటలను దాని చుట్టూ వ్రాయమని సభ్యులను మీరు కోరవచ్చును. జాబితాకు చేర్చుటకు సభ్యులు లేఖనములనుండి పదములు లేక వాక్య భాగములను సభ్యులు వెదకవచ్చును: మత్తయి 25:34 – 40; లూకా 10:25 – 37; 2 నీఫై 25 – 26; మోషైయా 18:8 – 9; 3 నీఫై 18:25; సిద్ధాంతము మరియు నిబంధనలు 81:5. ఈ వాక్యములనుండి పరిచర్యను గూర్చి మనము ఏమి నేర్చుకొనగలము? సభ్యులు తాము చూచిన పరిచర్యల మాదిరులను పంచుకోమని మీరు కోరవచ్చును. జనుల యొక్క ఆత్మీయ మరియు ఇహలోక అవసరాలను తీర్చుటకు మన పరిచర్య ఏ విధముగా సహాయపడును? క్రీస్తుకు దగ్గరకు రావడానికి ప్రజలకు అది ఏ విధముగా సహాయపడగలదు?

## పరిచర్యకు మన పరిపూర్ణమైన మాదిరి రక్షకుడు.

శక్తివంతముగా ఎలా పరిచర్య చేయాలో నేర్చుకొనుటకు, లేఖనములలోనుండి రక్షకుడు ఇతరులకు చేసిన పరిచర్య వృత్తాంతములను---సభ్యులు పంచుకోవచ్చును---యోహాను 4 – 6 మరియు మార్కు 2:1 – 12 లో అనేక మాదిరులు కనుగొనబడును. సభ్యులు ఈ

వృత్తాంతములు వారిని ఆకట్టుకున్న విషయములను, పరిచర్య గురించి వారు నేర్చుకున్న సూత్రములను, పంచుకోవచ్చును. ఉదాహరణకు, రక్షకుడు ఇతరులకు తన సేవను ఎలా వ్యక్తీకరించాడు? ఆయన జనుల ఆత్మీయ అవసరతలను అదేవిధంగా శారీరక అవసరతలను కూడా ఎలా తీర్చగలిగాడు? జనులు తమ పరిచర్యలో ఈ సూత్రములను ఉపయోగించుటను వారు చూచిన సమయాలను తరగతి సభ్యులు పంచుకోగలరు.

## క్రీస్తు వంటి ప్రేమ ద్వారా పరిచర్య ప్రేరేపించబడును.

క్రీస్తు వంటి ప్రేమ చేత ప్రేరేపించబడిన పరిచర్య యొక్క శక్తిని తెలుసుకొనుటకు, ఈ క్రింది వాక్యములను బోర్డుమీద వ్రాయుము మరియు ఖాళీలు పూరించుటకు విధానములను సూచించుటకు సభ్యులను ఆహ్వానించుము: *నేను సేవ చేయుచున్న జనులను నేను నిజముగా ప్రేమించినప్పుడు, నేను ________________.* నేను ఇతర కారణాల కొరకు సేవ చేసినప్పుడు, నేను ______________________________________. ఇతరులకు మన పరిచర్య, క్రీస్తువంటి ప్రేమ ద్వారా ప్రేరేపించబడుటను నిశ్చయపరచుటకు మనము ఏమి చేయవలెను? మనము పరిచర్య చేయుటకు నియమించబడిన వారిపట్ల క్రీస్తువంటి ప్రేమను మనము ఎలా పెంపొందించుకోగలము? (మోరోనై 7:45- 48 చూడుము). క్రీస్తువంటి ప్రేమ చేత ప్రేరేపింపబడిన పరిచర్యల యొక్క మాదిరులను సభ్యులు పంచుకోవచ్చును.

## దేవుడు తన బిడ్డలందరూ కావలికాయబడి మరియు శ్రద్ధ తీసుకోబడాలని కోరుచున్నాడు.

అధ్యక్షుడు రస్సెల్ ఎం. నెల్సన్ ఇలా అన్నారు, "ప్రభువు యొక్క నిజమైన మరియు సజీవమైన సంఘము యొక్క నాణ్యతా చిహ్నము, ఎల్లప్పుడూ సక్రమపరచబడి, దేవుని యొక్క బిడ్డలకు మరియు వారి కుటుంబాలకు పరిచర్య చేయుటకు ప్రయత్నము నడిపించబడియుండును" ("దేవుని శక్తి మరియు అధికారముతో పరిచర్య చేయుట" లియహోనా, మే 2018,69). అధ్యక్షుడు నెల్సన్ ఉపదేశించిన "సక్రమపరచబడిన, నడిపించబడిన" విధానములలో కొన్ని దానిలో సంఘము వ్యక్తుల కొరకు సరైన శ్రద్ధ తీసుకొనుటకు మనకు సహాయపడును. ఈ ప్రయత్నములు "ప్రభువు యొక్క నిజమైన మరియు సజీవమైన సంఘము యొక్క నాణ్యతా చిహ్నము" గా ఎందుకున్నవి? (మరికొన్ని ఆలోచనల కొరకు మోషైయ 18:21 – 22 మరియు మోరోనై 6:4 – 6 చూడుము) జనులు వారి సంఘ పిలుపులు లేక నియామకములందు పరిచర్య చేయుట వలన మన జీవితాలు లేక ఇతరుల జీవితాలలోనికి వచ్చిన దీవెనలేవి?

## దేవుని దృష్టిలో ఆత్మల యొక్క విలువ బహు గొప్పది.

మనుష్యులను మనం చూచే విధానం వారికి మనం పరిచర్య చేసే విధానంపై ప్రభావితం చూపుతుందని మోషైయ కుమారుల అనుభవాలు వివరిస్తున్నవి. నీఫైయులు, లేమనీయులను ఏవిధంగా చూసేవారు మరియు మోషైయ కుమారులు లేమనీయులను ఏవిధంగా చూసేవారు, మీరు బోర్డుమీద వ్రాయవచ్చును: తరువాత ఈ వాఖ్యలలో ప్రతీ దానిక్రింద వ్రాయుటకు మాటలను మరియు వాక్యభాగములను కనుగొనుటకు మోషైయా 28:1 –3, మరియు ఆల్మా 26:23 – 26ను పరిశీలించుము. ఈ పోలిక మనము ఇతరులను చూసే విధానము వారికి మనము పరిచర్య చేసే విధానమును ఎలా ప్రభావితం చేస్తుంది, ఇది మనకేమి బోధించును? (సి & ని 18:10 – 16 చూడుము)..

## నిజమైన పరిచర్య ఇతరుల అవసరాలపై దృష్టిసారించును.

మనము పరిచర్య చేయుచున్నప్పుడు, ఇతరుల అవసరాలపై దృష్టిసారించుట యొక్క విలువను సరిగా గ్రహించుటకు సభ్యులకు సహాయపడుటకు, బహుమతులు ఇచ్చి పుచ్చుకోవటంతో పోల్చవచ్చును. మనకు అవసరము లేక కోరుకున్నదానిని స్పష్టముగా ఎరిగిన వారినుండి ఒక అర్థవంతమైన బహుమానమును మనము ఎప్పుడైనా పొందామా? పరిచర్య చేయుట ఒక ఆలోచనాపూర్వకమైన బహుమానముగా ఎలా ఉన్నది? ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశమునుండి ఇతరుల అవసరాలకు అనుగుణంగా జనులు ఎలా పరిచర్య చేసారో రుజువు చేయు వృత్తాంతములను చర్చించుటకు ఆలోచించుము (ఉదాహరణకు, జీన్ బి. బింగ్హామ్, "రక్షకునివలె పరిచర్య చేయుట", లియహోనా, మే 2018 చూడండి). ఈ సూత్రములను రుజువు చేయు ఇతర వృత్తాంతములను సభ్యులు కూడా పంచుకోవచ్చును.

ఇతరుల అవసరాలు ఏవో మనము ఎలా తెలుసుకోగలము? వారు పరిచర్య చేయుచున్న జనులలో కొందరి పేర్లను జాబితా చేయమని ప్రతీ సభ్యుడను అడుగుము. ప్రతీ పేరుకు ఎదురుగా ప్రశ్నకు జవాబును వ్రాయండి, "క్రీస్తుకు దగ్గరగా వచ్చుటకు ఈ వ్యక్తికి ఏమి అవసరం? అన్వయించదగినట్లుగా, ప్రతీ వ్యక్తి పొందాల్సిన అవసరమైన విధులను చేర్చుటకు సభ్యులను ప్రోత్సహించుము. ఇతరుల అవసరాలను తీర్చుటకు వారికి సహాయపడుటకు ప్రేరేపణను వెదకుటకు మరియు పై ప్రశ్న గురించి ఆలోచించుటను కొనసాగించమని సభ్యులను ఆహ్వానించుము.

## ఇతరుల నుండి పరిచర్యను అంగీకరించవలెనని ప్రభువు మనల్ని కోరుచున్నాడు.

ఎల్డర్ రాబర్ట్ డి. హేల్స్ఇలా అన్నారు: "సువార్త ప్రణాళికకు ఇచ్చుట మరియు తీసుకొనుట అవసరము . . . కష్టములో ఉన్న వ్యక్తులు తరచూ ఇలా అంటారు: నేనే చేసుకుంటాను, . . . నా గురించి నేను శ్రద్ధ తీసుకోగలము. లోకోక్తి చెప్పినట్లుగా ఏ వ్యక్తి ఎవరి సహాయం అక్కరలేనంత ధనికులుగా లేరు, తన పొరుగువానికి ఉపయోగములేనంత నిరుపేదగా కూడా ఎవరూ లేరు. "నమ్మకముతో ఇతరులనుండి సహాయమును అడుగుట మరియు దయతో దానిని ఇచ్చు మనోవైఖరి, మన సహజ స్వభావంలో భాగముగా ఉండాలి" ("We Can't Do It Alone," *Ensign,* Nov. 1975, 91, 93). కొన్నిసార్లు ఇతరుల నుండి సహాయము తీసుకోవటానికి మనము ఎందుకు సందేహిస్తాము? సహాయమును అంగీకరించుటకు మన సమ్మతి మనకు సేవ చేసే వారిని దీవించుటకు ఎలా సహాయపడును? మనము ఒకరినొకరం ఎందుకు అవసరమో 1 కొరింథీయులకు 12:13–21 ఏమని సూచించును?

## ఇతరులకు మనము పరిచర్య చేయగల అనేక విధానములున్నవి.

ఒకరికొకరు పరిచర్య చేయుటకు అనేక విధానాలను ఆలోచించుటకు సభ్యులకు సహాయపడుటకు, "వారితో కలిసియుండి బలపరచుము" అనేఎల్డర్ జెఫ్రీ ఆర్. హాల్లాండ్ యొక్క సందేశమును సమీక్షించుటకు మీరు వారిని అడగవచ్చు(లియహోనా, మే 2018, 101 – 3; మరియు, లియహోనా, రాబోవు సంచికలలో "పరిచర్య సూత్రాలు" కూడా చూడుము). సభ్యులు చిన్న గుంపులుగా వేరుచేయబడవలెను, మరియు ప్రతి గుంపు, ఒక వ్యక్తికి సహాయము అవసరమగు దృశ్య వివరణలను గూర్చి ఆలోచించవచ్చు.. దృశ్య వివరణలలో వ్యక్తుల ఆత్మీయ మరియు ఐహిక అవసరాల కొరకు జనులు పరిచర్య చేయగల వేర్వేరు విధానాలను వారు ఏ విధంగా పరిచర్య చేయవలెనో సభ్యుల ఉద్దేశములను మేదడుకు మేత పెట్టవచ్చు. చర్చించబడిన అభిప్రాయాలు ఏవైనా వారు పరిచర్య చేయు జనులను దీవించగల వారి అభిప్రాయాలను పంచుకోమని గుంపులను అడుగుము. ■

© 2018 by Intellectual Reserve, Inc. All rights reserved. ఆంగ్ల ఆమోదము: 3/18 అనువాద ఆమోదము: 3/18. Translation of *Come, Follow Me—For Elders Quorum and Relief Society, April 2018.* Telugu. PD60006160 421

